# పుట్టగొడుగుల్లా అదనపు అంతస్తులు!

- ప్రభుత్వ ఆదాయానికి గండి
- ఫిర్యాదులు వస్తేనే అధికారుల్లో కదలిక
- ఈ నేపథ్యంలోనే ఏసీబీ దాడులు

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు పరిధిలోని బుచ్చిరాజుపాలెంలో ఓ బిల్డరు షెల్లార్, మూడు ఫ్లోర్లు నిర్మాణం కోసం అనుమతులు తీసుకుని దర్జాగా నాలుగో ఫ్లోరుకు శ్లాబ్ వేశారు. రహదారికి కొంతమేర సెట్‌బ్యాక్‌తో భవనం నిర్మించాలి. ఆ నిబంధనలూ పాటించలేదు. అయినా జీవీఎంసీ అధికారులకు ఇది కనిపించలేదట. ఫిర్యాదుల నేపథ్యంలో హడావుడి చేసి ప్లాన్‌కు విరుద్ధంగా కట్టిన దాన్ని కూల్చివేశారు. ఇదే రీతిన కాకానినగర్‌లోనూ జరిగింది. అయినా ఈ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి.

**ఎన్‌ఏడీలో జోరు**

ఎన్‌ఏడీ కూడలికి ఇరువైపులా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. జీవీఎంసీ జోన్–8 కిందకు వచ్చే ఈ ప్రాంతంలో కొంతమంది బిల్డర్లు ఇష్టానుసారంగా భవనాలు నిర్మిస్తున్నారు. ముందస్తుగా తీసుకున్న అనుమతులకు మించి అదనపు అంతస్తులతో భవన నిర్మాణాలు చేపడుతున్నారు. అయినా జీవీఎంసీ అధికారులు పట్టించుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

**ఫిర్యాదు వస్తేనే..**

నెల రోజుల వ్యవధిలో 90వ వార్డు కాకానినగర్, బుచ్చిరాజుపాలెంలో అనధికార నిర్మాణాలను జీవీఎంసీ జోన్–8 అధికారులు నిలిపివేశారు. అనుమతుల్లేకుండా చేపట్టిన పై అంతస్తుల శ్లాబ్‌లను కూల్చివేశారు. అయితే ఎవరో ఫిర్యాదు ఇస్తేనే గాని కన్నెత్తి చూడకపోవడంలో ఆంతర్యమేమిటన్నది


బుచ్చిరాజుపాలెంలో అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన భవనం

వారికే తెలియాలి. ఈ నేపథ్యంలోనే జోనల్ కమిషనర్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు చేశారనే ప్రచారం ఉంది.

**ఆదాయానికి గండికొడుతున్నదెవరు?**

అభివృద్ధి చెందుతున్న ఎన్‌ఏడీ కూడలిలో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకునేందుకు ఇటీవల కాలంలో ఎక్కువ మంది మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ అపార్ట్‌మెంట్లకు డిమాండ్ ఏర్పడింది. ఎస్‌ఎఫ్‌టీ ధర రూ.6 వేల వరకు పలుకుతుండటంతో అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి బిల్డర్లు ఎన్‌ఏడీ ప్రాంతాన్ని ఎంచుకుంటున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా, జీవీఎంసీ అధికారుల నుంచి రెండు అంతస్తులతో భవనం చేపడతామని అనుమతులు తీసుకొని, మూడు ఆ పై అంతస్తులను


పోర్టికోను కూల్చివేసిన దృశ్యం

నిర్మిస్తున్నారు. దీంతో జీవీఎంసీ ఆదాయానికి భారీగా గండిపడుతోంది.

**ఏసీబీ విచారణతో వేటు ఎవరిపైనో!**

భవన నిర్మాణాలు, అపార్టుమెంట్ల నిర్మాణం విషయంలో జీవీఎంసీ అధికారులు బిల్డర్లకు కొమ్ము కాస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారనే ఫిర్యాదులు ఏసీబీ అధికారులకు వెళ్లాయి. ఈ నేపథ్యంలోనే రెండు రోజుల కిందట వేపగుంటలోని జీవీఎంసీ జోనల్ కార్యాలయంపై ఏసీబీ అధికారుల దాడులు నిర్వహించినట్లు ప్రచారం సాగింది. ఫైళ్లు స్వాధీనం చేసుకొని,మరింత లోతైన విచారణ చేస్తుండటంతో ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే అధికారులు, సిబ్బందిపై వేటు ఖాయమనే చర్చ సాగుతుంది.

### కఠినంగా వ్యవహరిస్తాం



అనుమతులకు విరుద్ధంగా చేపట్టే నిర్మాణదారులపై కఠినంగానే వ్యవహరిస్తున్నాం. మా దృష్టికి వచ్చిన వెంటనే తనిఖీలు నిర్వహిస్తున్నాం. కాకానినగర్, బుచ్చిరాజుపాలెంలో శ్లాబ్‌లు కూల్చివేశాం. ఇలాంటి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. దీనిపై సిబ్బందికి కూడా తగిన ఆదేశాలు ఇచ్చాం.

– ఎం. మల్లయ్యనాయుడు, జోనల్ కమిషనర్, జోన్–8

# ‘అభివృద్ధి, సంక్షేమం కోసం మళ్లీ సీఎంగా జగన్’

వైఎస్సార్‌సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి


వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ నాయకులతో మాట్లాడుతున్న వైవీ సుబ్బారెడ్డి

గోపాలపట్నం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోతోందని వైఎస్సార్‌సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ఇదే విధానం కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్పొరేటర్లు, క్లస్టర్ ఇన్‌చార్జిలతో పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ ముఖ్యమంత్రిగా జగనే ఎందుకు కావాలి అన్న విషయాన్ని ప్రతీ ఇంటికి తీసుకువెళ్లాలని సూచించారు. అవినీతిరహితంగా పాలన సాగాలంటే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావలసిన ఆవశ్యకత ఉందన్నారు. సీఎం జగన్ పాలనలో సామాజిక న్యాయం జరిగిందని, పేదలు ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారని అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో ప్రారంభం కానున్న సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ యాత్రలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనేలా అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, జిల్లా పార్టీ కార్యాలయ పర్యవేక్షకుడు రవిరెడ్డి, పశ్చిమ నియోజకవర్గ పరిశీలకుడు ఎస్‌ఏ రెహమాన్, జీవీఎంసీ కో–ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్, పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, కార్పొరేటర్లు, మండల జేసీఎస్ ఇన్‌చార్జులు, వార్డు నాయకులు పాల్గొన్నారు.

# ఆడారి ఆనంద్‌కుమార్ ఔదార్యం


ఆడారి ఆనంద్ కుమార్ సమకూర్చిన పింఛన్‌ను అందిస్తున్న బెహరా భాస్కరరావు


58వ వార్డులో దివ్యాంగ బాలుడికి పింఛన్ ఇస్తున్న పార్టీ నాయకులు

ఏటీఆర్ ట్రస్ట్ ద్వారా పింఛన్ల పంపిణీ

గోపాలపట్నం: పేదలకు అండగా ఉంటూ వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఔదార్యం చాటుకుంటున్నారని జీవీఎంసీ కో–ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు అన్నారు. సాంకేతిక కారణాల ద్వారా సామాజిక పింఛన్ అందని వారికి తన సొంత నిధులతో పింఛన్లు అందిస్తున్నారన్నారు. గోపాలపట్నం కుమారి కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా ఆయన దృష్టికి వచ్చిన వారికి ఆడారి తులసిరావు ట్రస్ట్ ద్వారా ఆడారి ఆనంద్ కుమార్ సమకూర్చిన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ జీవీఎంసీ 91, 92 వార్డుల పరిధిలో 18 మందికి రూ.2750పింఛను నగదును అందించారన్నారు. 91వ వార్డులో 10 మందికి, 92వ వార్డులో 8 మందికి ఈ నగదును సమకూర్చారని తెలిపారు. ఆడారి ఆనంద్ కుమార్ మంచి మనసు ఉన్నవారని, ఆయనకి మనమంతా అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడు, గుణిశెట్టి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నగర ప్రధాన కార్యదర్శి బండారు వరలక్ష్మి, కొమనాపల్లి త్రినాథరావు, కె.రామకృష్ణ, బండారు నాగేశ్వరరావు, కంపర సత్తిబాబు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**చీరల పంపిణీ**

ఇటీవల మహిళలకు ఆడారి ఆనంద్ కుమార్ దసరా, దీపావళి సందర్భంగా అందించిన చీరలను 477 సచివాలయం పరిధిలో ఉన్న పొదుపు సంఘాల అధ్యక్ష కార్యదర్శులకు, వలంటీర్లకు, సచివాలయ కార్యదర్శులకు బెహరా భాస్కరరావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**దివ్యాంగ బాలుడికి పింఛన్**

మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డు పిలకవానిపాలెం ప్రాంతానికి చెందిన దివ్యాంగ బాలుడు కాకి సంతోష్‌కు వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ సొంత నిధులతో పింఛన్ ఇచ్చారు. గత నెల గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆ ప్రాంతంలో పర్యటించిన ఆనంద్‌కుమార్ సంతోష్ కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి, అతడి వైకల్యం గురించి తెలుసుకుని చలించిపోయారు. నవంబర్ నెల నుంచి తన సొంత నిధులతో పింఛన్ ఇస్తానని హామీ ఇచ్చారు. దానిని నెరవేర్చుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం ఆ బాలుడి ఇంటికి వెళ్లి రూ. 2750 రూపాయల పింఛన్ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ బోర్డ్ డైరెక్టర్ చుక్క వరలక్ష్మి, పొడుగు రాజు, కోటా కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### కొనసాగుతున్న ఆరోగ్య సురక్ష శిబిరాలు


మందులు అందజేస్తున్న కార్పొరేటర్ లక్ష్మణరావు

సింథియా: జీవీఎంసీ 62వ వార్డు ఎస్సార్‌కాలనీలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి విశేష స్పందన లభించింది. కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రతీ ఇంటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి, టోకెన్లు అందజేశారన్నారు. ఆ టోకెన్ ద్వారా శిబిరంలో వైద్య చికిత్స అందించడం జరుగుతుందన్నారు. శిబిరానికి హాజరైన వారికి ఆడారి ఆనంద్‌కుమార్ సహకారంతో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు.

- జీవీఎంసీ 63వ వార్డు చింతల్లోవ సచివాలయ పరిధిలో సోమవారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పిలక రామ్మోహనరెడ్డి, వార్డు అధ్యక్షులు సోమాదుల సురేష్ ప్రారంభించారు.. అధిక సంఖ్యలో ప్రజలు వైద్య సేవలు పొందారు.

### పోలీసుల అదుపులో హత్య కేసు నిందితులు

గోపాలపట్నం: ఆసవానిపాలెంలో ఆదివారం రాత్రి జరిగిన గొడవలో ఆలమూరి కరుణ్ కుమార్ మృతికి కారణమైన నలుగురిని సోమవారం ఎయిర్‌పోర్టు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎయిర్‌పోర్టు పోలీసులు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ వేగవంతం చేశారు. వీరిని మంగళవారం రిమాండ్‌కు పంపిచే అవకాశముందని సమాచారం.

### శివాలయంలో ప్రత్యేక పూజలు


తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్న భక్తులు

విశాఖ విద్య: ఎన్‌ఏడీ కూడలిలోని శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. అలాగే జీవీఎంసీ 52వ వార్డు కరాసలోని సీతారామ, పార్వతీ పరమేశ్వర గణపతి, షిర్డీ సాయి ఆలయంలో పంచామృతాలతో అభిషేకం జరిపించారు. భక్తుల గోత్రనామాలతో అర్చకులు పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

కంచరపాలెం: స్థానిక 104 ఏరియా బాపూజీనగర్‌లోని కోదండరామ కాశీ విశ్వేశ్వర ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు.

### రైళ్లలో పేలుడు పదార్థాల రవాణా నేరం

తాటిచెట్లపాలెం: ప్రయాణికులు రైళ్లలో ప్రయాణించేటపుడు ఎట్టి పరిస్థితుల్లోనూ పేలుడు, మండే స్వభావం గల పదార్థాలను తమతో తీసుకువెళ్లరాదని, ఇది ప్రమాదకరమని, శిక్షార్హమైన నేరమని వాల్తేర్ డివిజన్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టపాసులు, గ్యాస్ సిలిండర్స్, ఏసిడ్, కిరోసిన్, పెట్రోల్ వంటి వాటిని రైళ్లలో, రైల్వే స్టేషన్లలోనికి తీసుకురావడం రైల్వే యాక్ట్ 1998 ప్రకారం నేరమని, ఇలా చేసిన వారికి మూడేళ్ల వరకు జైలు, జరిమానా విధించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. దీపావళి సమీపిస్తున్న తరుణంలో వాల్తేర్ డివిజన్ వీటికి సంబంధించి ఆర్పీఎఫ్, జీఆర్పీ సిబ్బందితో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీరితోపాటు సివిల్ డిఫెన్స్ సభ్యులు, టీటీఈలు, కోచ్ అటెండెంట్స్, ట్రైన్ మేనేజర్స్, స్టేషన్ మేనేజర్లు కూడా తరచూ తనిఖీలు చేపడతారన్నారు. ప్రయాణికుల సహాయం కోసం 139 నంబర్‌ను సంప్రదించాలని త్రిపాఠి కోరారు.

**పలు రైళ్ల రీ షెడ్యూల్..**

బెంగళూరులో మంగళవారం ఉదయం 10.15 గంటలకు బయల్దేర వలసిన బెంగళూరు–అగర్తలా(12503) హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ 24 గంటలు ఆలస్యంగా బుధవారం ఉదయం 10.15 గంటలకు బయల్దేరుతుంది. అలెప్పీలో మంగళవారం ఉదయం 6 గంటలకు బయల్దేరాల్సిన అలెప్పీ–ధన్‌బాద్ (13352) బొకారో ఎక్స్‌ప్రెస్ సుమారు 5 గంటలు ఆలస్యంగా ఉదయం 10.45 గంటలకు బయల్దేరుతుంది.

# ప్రజల సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్

విశాఖ విద్య: ప్రజా సంకల్పయాత్ర ద్వారా తెలుసుకున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ అన్నారు. ప్రజా సంకల్పయాత్రకు ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా 52వ వార్డు శాంతినగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో సోమవారం వేడుకలు నిర్వహించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బీఎస్ కృష్ణతో కలసి కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం తలపెట్టిన పాదయాత్రలో భాగస్వామ్యం కావడం గొప్ప అనుభూతిగా మిగిలిందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉన్నారని, మళ్లీ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చూడాలనే అభిలాష అందరిలోనూ ఉందన్నారు. కార్యక్రమంలో సింహాచలం ట్రస్టుబోర్డు సభ్యురాలు శ్రీదేవి వర్మ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీధర్, ఆల్ఫా కృష్ణ

# ‘జగనన్నకు చెబుదాం’కు 5 వినతులు

కంచరపాలెం: జ్ఞానాపురంలోని జీవీఎంసీ జోన్–5 కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 05 వినతులు అందాయి. అర్జీదారుల నుంచి వాటిని జోనల్ కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ స్వీకరించి పరిశీలించారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆయా విభాగాల అధికారులకు వినతులను అందజేశారు. టౌన్ ప్లానింగ్‌కు 02, యూసీడీకి 01, పబ్లిక్ హెల్త్‌కు 01, రెవెన్యూ విభాగానికి 01 చొప్పున అర్జీలు అందినట్లు జెడ్సీ కృష్ణ తెలిపారు. వీటి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్–1 టీఎస్ఎన్ రాజు, సూపరింటెండెంట్–2 ఆర్.వి. రాజు, రెవెన్యూ ఆర్‌వోలు బాబూరావు, రాజ్యలక్ష్మి, పబ్లిక్ హెల్త్ ఏఎంహెచ్‌వో డాక్టర్ ఎ.సునీల్‌కుమార్, ఇంజినీరింగ్ ఈఈలు టి.ప్రసన్నరెడ్డి, డీఈ భరణికుమార్, టౌన్ ప్లానింగ్ టీపీవో అసిస్టెంట్ అపరంజిత, ఎస్ఎస్ జనార్దన్, టీపీఆర్‌వో ఏపీడీ పద్మావతి, వాటర్ వర్క్స్ ఏఈ మోహన్ తదితరులు పాల్గొన్నారు.


అర్జీలు పరిశీలిస్తున్న జెడ్సీ కృష్ణ

# ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు

గోపాలపట్నం: ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని గోపాలపట్నం సీఐ అశోక్ కుమార్ సూచించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గోపాలపట్నం రైతు బజారు వద్ద ఉన్న ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై సీఐ అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటోలను ఎక్కడ పడితే అక్కడ రోడ్డుపై నిలిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. బస్ స్టాపుల వద్ద నిలపరాదని సూచించారు. ఆటోలకు ఇన్సూరెన్స్, డ్రైవర్లు లైసెన్స్ కలిగి ఉండాలని, యూనిఫాం ధరించాలని తెలిపారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఆటో డ్రైవర్లు క్రమశిక్షణగా వ్యవహరించక పోవడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. స్కూల్ సమయాల్లో మరింత ఇబ్బందికరంగా ఉంటోందన్నారు. ట్రాఫిక్ పోలీసుల విధులకు ఆటంకం కలిగించకుండా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.


ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న సీఐ అశోక్ కుమార్

# చిట్టీల పేరుతో మోసం

ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితులు

గోపాలపట్నం: చీటీలు వేసి చేతులెత్తేసిన ఘటన మర్రిపాలెం సాయినగర్‌లో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మర్రిపాలెం సాయినగర్‌కు చెందిన భీమరశెట్టి వరలక్ష్మి చీటీలు వేసేది. ఎక్కువగా బంధువుల వద్దే చీటీలు వసూలు చేసేది. ఇది చాలా కాలం నుంచి సాగుతోంది. కంచరపాలెం, మర్రిపాలెం, కొత్తపాలెం పరిసర ప్రాంతాల వారు ఆమె వద్ద చీటీలు వేసేవారు.

చాలా మంది చీటీలు వేసి పాడుకునే సమయంలో డబ్బులు ఇచ్చేది కాదు. డబ్బులకు వడ్డీ ఇస్తానని నమ్మబలికేది. దీంతో రూ. 5లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు ఆమె వద్ద ఉంచేశారు. ఎప్పుడు అడిగినా మాట దాట వేసేదని వాపోయారు. ఎన్నటికీ ఇవ్వక పోవడంతో సోమవారం సాయంత్రం ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం 30 నుంచి 40 మంది వరకు బాధితులు ఫిర్యాదు చేసినట్లుగా తెలుస్తోంది. దీనిపై ఎయిర్‌పోర్టు పోలీసులు ప్రాథమిక దర్యాప్తు చేపట్టారు. పూర్తి విచారణలో వివరాలు తెలియాల్సి ఉంది. చీటీలు నిర్వహించే వరలక్ష్మి కుటుంబ సభ్యులను కూడా స్టేషన్‌కు తీసుకు వచ్చి విచారిస్తున్నారు.


ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న బాధితులు

## ప్రజల ఆరోగ్యానికి భరోసా


జగనన్న ఆరోగ్య సురక్ష కిట్ అందజేస్తున్న కార్పొరేటర్ సుధ

మల్కాపురం: ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ అన్నారు. హరిజనవీధి సచివాలయం పరిధిలో ప్రజల కోసం సోమవారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. 275 మందికి సేవలందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మంచి ఆలోచనతో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షుడు జి.వి.ఎస్.ఎన్.రాజు (కేబుల్ వాసు ),వైద్య అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాధాకృష్ణ మహోత్సవాలపై సమీక్ష

మల్కాపురం: ఈ నెల 26న రాధాకృష్ణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించాలని యాదవ సంఘం నాయకులు తీర్మానించారు. స్థానిక యాదవ సంఘం కార్యాలయంలో సోమవారం నాయకులు సమావేశమయ్యారు. పశ్చిమ నియోజకవర్గ శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం ప్రతినిధులు పల్లా సోమేశ్వరరావు,ప్రసాద్‌యాదవ్,పాముల వేణు,ఉరుకూటి మహాలక్ష్మి,నూనెల శ్రీను,పాము రూప మాట్లాడుతూ నగరంలోని గోకుల్ పార్కు వద్ద గల శ్రీకృష్ణుడి ఆలయం వద్ద మహోత్సవాలు జరుగుతాయన్నారు. అధిక సంఖ్యలో యాదవ సోదరులు ఉత్సవాలకు తరలి రావాలని పిలుపునిచ్చారు.

## ఆశ్రమం నుంచి కుటుంబీకుల చెంతకు..


కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న మమత

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజుపాలెం జీవీఎంసీ షెల్టర్‌లో ఆశ్రయం పొందుతున్న ఇద్దరు వ్యక్తులను సోమవారం వారి కుటుంబీల చెంతకు చేర్చారు. కొన్ని రోజుల కిందట కేజీహెచ్‌లో చికిత్స కోసం చేరిన వారి తీసుకెళ్లేందుకు ఎవరూ రాకపోవడంతో వారికి మమత చారిటబుల్ ట్రస్టు నిర్వాహకురాలు ఎల్లేటి మమత ఆశ్రయం కల్పించారు. వీరిలో ఒకరు ఒడిశాకు చెందిన అజిత్ కాగా బిహార్‌కు చెందిన ఉమేష్ ఉన్నారు. వారి కుటుంబ సభ్యులకు వివరాలు తెలుసుకున్నారు. ఎట్టకేలకు మూడు నెలల తర్వాత వారిద్దరినీ కుటుంబ సభ్యులకు అప్పగించారు.కుటుంబ సభ్యులు జీవీఎంసీ నిరాశ్రయుల కేంద్రం మేనేజర్ మమతకు కృతజ్ఞతలు తెలిపారు.

# సుబ్బారెడ్డి దృష్టికి వార్డు సమస్యలు

మల్కాపురం: తన వార్డు పరిధిలోని పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డికి సోమవారం 58వ వార్డు కార్పొరేటర్ లావణ్య వినతిపత్రం అందజేశారు. పార్టీ కార్యాలయంలో సుబ్బారెడ్డిని కలిసిన ఆమె ప్రధాన సమస్యలను వివరించారు. రామ్‌నగర్,ములగాడ వద్ద ప్రధాన గెడ్డ హెచ్‌పీసీఎల్ రక్షణ గోడకు ఆనుకుని ఉంటుందని, హెచ్‌పీసీఎల్ వారు రక్షణ గోడ వద్ద ఇనుప వాసాలు గెడ్డ వద్ద పెట్టడంతో భారీ వర్షాలు కురిసేటప్పుడు వ్యర్థాలు నిలిచిపోయి మురుగు ఇళ్లలోకి వస్తుందని వివరించారు. హెచ్‌పీసీఎల్ నుంచి అధికంగా కాలుష్యం విడుదలవుతుందని ఆ సంస్థ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


వైవీ సుబ్బారెడ్డికి సమస్య వివరిస్తున్న కార్పొరేటర్ లావణ్య

# టీడీపీ నాయకుడితో ప్రాణహాని

పోలీసులు రక్షణ కల్పించాలని బాధితుల విన్నపం

మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డు శ్రీహరిపురం ప్రాంతానికి చెందిన టీడీపీ నాయకుడు పోతబత్తుల శ్రీనుతో తమకు ప్రాణహాని ఉందని పలువురు బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. రౌడీ మాదిరిగా ప్రవర్తిస్తూ, తమను భయభ్రాంతులకు గురిచేస్తున్న అతడిపై చర్యలు తీసుకోవాలని విలేకరుల సమావేశంలో వాపోయారు. వార్డు పరిధిలోని వైష్ణవి ఫంక్షన్ హాల్లో సోమవారం వారు మీడియాతో మాట్లాడారు. 58వ వార్డు టీడీపీ కార్యదర్శిగా ఉన్న పోతబత్తుల శ్రీను ఆగస్టు 3న తాను శ్రీహరిపురం వద్ద గల ఆటోస్టాండ్ వద్ద నిల్చుంటే వెనుక నుంచి వచ్చి దాడి చేసి, చెప్పకోలేని విధంగా దూషించాడని వంగా శ్రీను అనే బాధితుడు తెలిపారు. తనతో జాగ్రత్తగా ఉండాలని, లేకుంటే ఇటువంటి దాడి తప్పదని హెచ్చరించాడని తెలియజేశాడు. దున్న పద్మావతి అనే మహిళ మాట్లాడుతూ శ్రీహరిపురం వద్ద తన కుమారుడు దున్న మంగరాజు షాపు వద్దకు ఆగస్టు 31న సాయంత్రం 4 గంటలకు పోతబత్తుల శ్రీను వచ్చి తనపై దాడి చేశాడని తెలిపారు. షాపు దగ్గరకు వచ్చి, అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని చెప్పినందుకు దాడి చేయడమేగాక, ఆ సమయంలో అడ్డు వచ్చిన వారిపై సోడా బాటిల్ తీసుకుని చంపేస్తానని బెదిరించాడని పద్మావతి తెలియజేశారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎప్పటికైనా చంపేస్తానని బెదిరిస్తున్నాడని తెలిపారు. తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని కోరారు. మీడియా సమావేశంలో పాల్గొన్న బాధితులకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి మళ్ల ధనలత అండగా నిలిచారు. దాడులకు పాల్పడిన వ్యక్తిపై పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. బాధితులకు ఏం జరిగినా పోతబత్తుల శ్రీనే కారణమన్నారు. అతడిపై పోలీసులు కఠినంగా వ్యవహరించేవరకు పోరాడతామని తెలిపారు.


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బాధితులు, వైఎస్సార్‌సీపీ నాయకులు

## ఐఎన్ఎస్ ఢిల్లీని సందర్శించిన విద్యార్థులు


విశాఖపట్నంలోని ఐఎన్ఎస్ ఢిల్లీ వద్ద విద్యార్థులు

సింథియా: ఇండియన్ నేవీ ఔట్రీచ్ కార్యకలాపాల్లో భాగంగా న్యూఢిల్లీలోని అమృత విద్యాలయం నుంచి 120 మందికి పైగా విద్యార్థులు విశాఖపట్నంలోని ఐఎన్ఎస్ ఢిల్లీని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నావికాదళ సిబ్బంది పలు నౌకల పనితీరుతో పాటు వాటి సామర్థ్యాలను, దేశ భద్రతలో ఇండియన్ నేవీ బహుముఖ పాత్ర గురించి వివరించారు.

## అపూర్వ సమ్మేళనం


పూర్వ విద్యార్థిని సత్కరిస్తున్న సభ్యులు

సింథియా: ఏ రంగంలోనైనా నిస్వార్థంగా, నిబద్ధతతో పని చేస్తే గుర్తింపు వస్తుందని హిందూస్థాన్ షిప్‌యార్డ్ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కార్యనిర్వాహక కమిటీ ప్రతినిధి, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.కె.అప్పారావు, జీటీవీ రమేష్ అన్నారు. సోమవారం విశాఖ నగరంలోని ఒక హోటల్‌లో జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. సంఘ సేవకులు చెల్లూరి భాస్కరరావు, మూల భాస్కరరావు, అదిల్, వర్మరాజు, శివాజీ, సీహెచ్.అనురాధ, ఆడమ్స్ వెంకట్, సరగడం వెంకట్, యూవీ రావ్‌లను సన్మానించారు.